అందమైన మనసులో ఇంత అలజడెందుకో ఎందుకో ఎందుకో ఎందుకో...

తెలిక్కైన మాటలే పెదవి దాటవెందుకో ఎందుకో ఎందుకో ఎందుకో...

ఎందుకో.. అసలెందుకో.. అడుగెందుకో.. మొదటిసారి ప్రేమ కలిగినందుకా || అందమైన మనసులో ||

అక్షరాలు రెండే.. లక్షణాలు ఎన్నో ఏమని చెప్పాలి నీతో..

ఒక్క మాట అయినా తక్కువేమి కాదే ప్రేమకు సాటేదీ లేదే..

రైలు బండి కూతే సన్నాయి పాట కాగా రెండు మనసులొకటయ్యేనా...

కోయిలమ్మ పాటే మది మీటుతున్న వేళ కాలి మువ్వ గొంతు కలిపెనా.. || అందమైన మనసులో ||

ఓర నవ్వుతోనే ఓనమాలు నేర్పి ఒడిలో చేరిందా ప్రేమ

కంటి చూపుతోనే కొంటె సైగ చేసి కలవర పెడుతోందా ప్రేమ

గాలిలాగ వచ్చి ఎద చేరెనేమో ప్రేమ గాలి వాటు కాదే మైనా

ఆలయాన దైవం కరుణించి పంపెనమ్మా అందుకోవే ప్రేమ దీవెనా....

అందమైన మనసులో ఇంత అలజడెందుకో ఎందుకో ఎందుకో ఎందుకో..

తెలిక్కైన మాటలే పెదవి దాటవెందుకో ఎందుకో ఎందుకో ఎందుకో..

ఎందుకో.. అసలెందుకో.. అడుగెందుకో మొదటిసారి ప్రేమ కలిగినందుకా..

అందమైన మనసులో ఇంత అలజడెందుకో ఎందుకో ఎందుకో ఎందుకో...

తెలిక్కైన మాటలే పెదవి దాటవెందుకో ఎందుకో ఎందుకో ఎందుకో ...

www.telugulyrics.org